యమ యమ యమ యమ సున్నుండ తీసుకో యమ యమ యమ యమ సిగ్గు పడక తీసుకో

సున్నుండ తీసుకో ఓ బావా సిగ్గు పడకుండా తీసుకో నా బావా

సున్నుండ ఇచ్చుకో ఓ భామా ఇచ్చి నా గుండె పుచ్చుకు నా భామా

ఎడా పెడా ఎడా పెడా లాగించుకో అదో ఇదో ఏదో లాగా అరిగించుకో

హడావిడ హడావిడ వడ్డించుకో అందంతో కలిపేస్తే తింటా కాస్కో

సున్నుండ తీసుకో.. సున్నుండ ఇచ్చుకో..

పడుచుతనం పైకి నువు పాము లాగ పాకి చకా చకా చకాచకా తాడేసుకో పసుపు తాడేసుకో

ఉడుకుతనం మెచ్చి నా ఉడుం పట్టు నచ్చి పకా పకా పకా పకా పండించుకో బ్రతుకు పండించుకో

నా లేత తలుకుల్ని తాలింపేస్కో నా సిగ్గు తలుపుల్ని తోసేస్కో

నీ చీకు చింతల్ని చాలించేస్కో నా చాతి పై నువ్వు చాపేస్కో

హత్తుకొని చూస్కో నన్నెత్తుకొని ఉస్కో కింద పడి మీద పడి పెట్టుబడి రాబట్టుకో

సున్నుండ తీసుకో.. సున్నుండ ఇచ్చుకో..

సున్నుండ తీసుకో ఓ బావా సిగ్గు పడకుండా తీసుకో నా బావా

ఇంటిలోకి వచ్చి నట్టింటిలోకి వచ్చి చిటా చిటా చిటా చిటా మంటేసుకో అందమంటేసుకో

గడపలోకి వచ్చి అడిగింది నాకు ఇచ్చి గిట గిట గిట గిట మెక్కేసుకో మంచమెక్కేసుకో

అంగట్లో నా గొప్ప చాటించేస్కో సందిట్లో నా మీద చెయ్యేస్కో

ముద్దుల్తో నా నోరు మూయించేస్కో పొద్దెల్లా నా బరువు మోసేస్కో

ఆడుమరి ఖోఖో రహదారి ఇక రోఖో వెంటపడి వెచ్చపడి రాత్రిబడి పెట్టేసుకో ॥ సున్నుండ తీసుకో ॥

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy